

తగ్గిన టమోటా దిగుమతి

ప్రజాశక్తి-ములకలచెరువు

ములకలచెరువు టమోటా మార్కెట్కు రోజు రోజుకు దిగుమతి తగ్గుతోంది. 15 రోజుల కిందట ములకలచెరువు మార్కెట్ నుంచి బయట రాష్ట్రాలకు 40 లారీలకు పైగా ఎగుమతి అయ్యేవి. ప్రస్తుతం మార్కెట్కు దిగుబడి తగ్గడంతో 20 లారీలు వరకు బయట రాష్ట్రాలకు ఎగుమతి అవుతున్నాయి. ధరలు పెరుగుతుండడంతో మార్కెట్కు కాయలు కావడం లేదు. సోమవారం ములకలచెరువు మార్కెట్లో టమోటాలు బాక్స్ 30 కిలోల బాక్స్ ధర రూ.750, రెండో రకం రూ.500 పలికింది. బయట ప్రాంతాల్లో టమోటాకు డిమాండ్ తగ్గిన స్థానిక మార్కెట్ నుంచి ప్రస్తుతం కోల్కత్తా, తమిళనాడు, చండీఘర్, హైదరాబాద్కు ఎగుమతి అవుతున్నాయి.



మార్కెట్కు వచ్చిన టమోటాలు

నేడు విద్యాసంస్థల బంద్

'ఉక్కు' ఏర్పాటే ధ్యేయం

ఉద్యమమే ఊపిరిగా కదిలిన విద్యార్థి సంఘాలు



ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లాలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని కోరుతూ విద్యార్థి సంఘాలు జిల్లా బంద్కు పిలుపునిచ్చాయి. ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్, డివైఎఫ్ఐ, పిడిఎస్యు, పిడిఎస్ఒ వంటి విద్యార్థి సంఘాల నాయకత్వాలు ఉమ్మడిగా రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్నరీతిలో సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్ర మను ఏర్పాటు చేయాలనే డిమాండ్ చేస్తున్నాయి. కేంద్రాన్ని నిలదీసి విభజన చట్టంలోని హక్కులన్నింటినీ సాధించుకోవాలని కోరుతున్నాయి. విద్యార్థి సంఘాలు మొదలుకుని ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలకు అతీతంగా నినదిస్తున్న సంగతి తెలిసిందే. రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలు రాష్ట్రానికి రావాల్సిన హక్కులను సాధించుకోవడంలో ఉమ్మడిగా వ్యవ హరించాలనే డిమాండ్ కొన్నేళ్లుగా వినిపిస్తోంది. కానీ రాష్ట్రంలోని పాలక, ప్రతిపక్షాలకు రాష్ట్రానికి రావాల్సిన హక్కుల సాధన కంటే వ్యక్తిగత సమస్యల పరిష్కారానికి హక్కులను బలిపెడుతున్న వైనంలో అభ్యుదయ విద్యార్థి సంఘాల నాయకత్వాలు గళమెత్తాయి. ఇప్పటికే విద్యార్థి సంఘాలు యోగి వేమన యూనివర్శిటీలో బిఇడి సెకెండ్ సెమిష్టర్ పరీక్షను వాయిదా వేయాలనే అభ్యర్థన మేరకు వాయిదా వేయడం గమనార్హం. ఇటువంటి పరిస్థి తుల నేపథ్యంలో 2014, 2019లో అధికారం చేపట్టిన టిడిపి, వైసిపిలు తమ పాలనా కాలం ముగింపు దశలో నటించడం పరిపాటిగా మారింది. ఇటువంటి నిర్లక్ష్య పాలకులు ప్రయివేటు పారిశ్రామికవేత్తలను తీసుకొచ్చి శిలాఫలాకాలు వేయడం, వాటిని మరోచోటికి మార్చడం వంటి నటనలతో కాలం వెళ్లదీస్తున్న నేపథ్యంలో విద్యార్థి సంఘాలు జిల్లా బంద్ను తల పెట్టడం గమనార్హం. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు స్పందించి రాష్ట్రానికి ఇవ్వాల్సిన హామీలను అమలు చేయడం, ఇవ్వాల్సిన నిధులను ఇచ్చి రాష్ట్రాభివృద్ధి దోహద పడాల్సిన అవసరం ఉంది. కేంద్ర, రాష్ట్రాల్లోని పాలకులు విఫలమైన సమయాల్లో విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాలు, మేధావులు స్పందించాల్సిన అవసరంలో భాగంగానే బంద్ను అర్థం చేసుకోవాల్సి ఉందని చెప్పవచ్చు.

ప్రజా వ్యతిరేక విధానాలను నిరసించండి

- సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు



కరపత్రాలను పంపిణీ చేస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని, రాయలసీమకు తీరని ద్రోహం చేసిన బిజెపిని వ్యతిరేకించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు పిలుపునిచ్చారు. సిపిఎం ఆధ్వర్యంలో ఈ నెల 15న విజయవాడలో చేపట్టిన ప్రజా రక్షణభేరి బహిరంగసభను జయప్రదం చేయాలని మండల కేంద్రంలో ప్రచార కరపత్రాలు పంచుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ విభజన సమయంలో వెనుక బడిన ప్రాంతాలకు ఇస్తామన్న ప్యాకేజీని కేంద్రం నుంచి రాబట్టడంలో జగన్మోహన్రెడ్డి, చంద్రబాబు ప్రభుత్వాలు విఫలమయ్యారన్నారు. వెనుకబడిన రాయలసీమ అభివ ృద్ధి విషయంలో ఇద్దరూ మోసం చేశారని విమర్శించారు. జిల్లాకు హంద్రీనీవా తీసుకొస్తామని, కడపలో ఉక్కు పరిశ్రమ, హామీనిచ్చారని, ఏ ఒక్క హామీనీ అమలు చేయకుండా బిజెపి మోసం చేసిందని విమర్శించారు. రాష్ట్రాన్ని అన్నివిధాలుగా మోసం చేసిన బిజెపితో వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు జతకడుతున్నాయని మండిపడ్డారు. మతోన్మాద బిజెపి చెర నుంచి ఆ పార్టీలు బయటకు రావాలని సూచించారు. బిజెపి మతత్వ అజెండాను అమలు చేస్తూ, రాజ్యాంగాన్ని కాలరాసి మనువాదాన్ని దేశంలో అమలు చేయాలని చూస్తోందని విమర్శించారు. దేశంలో మత విద్వేషాలను రెచ్చగొట్టి మైనార్టీలు, దళితుల పట్ల దాడులు చేయిస్తోందన్నారు. కార్పొరేటర్లకు కొమ్ముకాస్తూ లక్షలాది కోట్ల రూపాయలను రాయితీగా ప్రకటిస్తున్న కేంద్రం కార్మికులకు, రైతులకు చేసిందేమి లేదన్నారు. జిల్లా వ్యాప్తంగా కరువు విలయతాండం చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం 18 మండలాల్లోనే కరువు ఉందని ప్రకటించడం, నిమ్మనపల్లి మండలం లేకపోవడం దుర్మార్గమని పేర్కొన్నారు. రాజకీయంగా విపక్షాలను, ప్రజా సంఘాలను ఎక్కడికక్కడ జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం నిర్బంధించడం, అణచివేయడం కక్ష సాధింపు చర్యల్లో భాగమని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంపదను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెడుతున్నాయని విమర్శించారు. రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం ఈ నాలుగున్నరేళ్లలో రూ.పది లక్షల కోట్లు అప్పులు చేసి పెద్దలకు కట్టబెట్టిందన్నారు. ఇందులో నుంచి ఏడాదికి రూ.ఐదు వేల కోట్లు రాయలసీమ ప్రాంతానికి ఖర్చు పెట్టినా ఈపాటికి అభివృద్ధి చెంది ఉండేదని తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెనుకబడిన రాయలసీమ ప్రాంత ప్రాజెక్టుల పూర్తిపై ద ృష్టి సారించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపిని ఒంటరిపాటు చేయడం కోసమే ఈ నెల 15న విజయవాడలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. ఆ బహిరంగ సభకు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు నారాయణ, నిమ్మనపల్లి ప్రజలు పాల్గొన్నారు.

నకిలీ ట్రేడింగ్ మోసగాళ్లు అరెస్టు : డిఎస్పి

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

ట్రేడింగ్ పేరుతో బోర్డు తిప్పేసిన 9ఎఫ్ఎక్స్ గ్లోబల్ ట్రేడింగ్ కంపెనీకి చెందిన ఆరుగురు నిందితులను అరెస్టు చేసినట్లు డిఎస్పి మహబూబ్ బాషా తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 9 ఎఫ్ఎక్స్ గ్లోబల్ ట్రేడింగ్ కంపెనీ పేరుతో 2019లో తిరుపతిలో బ్రాంచ్ను ఓపెన్ చేసి కొద్దిరోజుల తర్వాత నెల్లూరు, కడప, రాయచోటిలలో నిందితులు కార్యాలయాలు ఏర్పాటు చేసుకున్నారని పేర్కొన్నారు. 302 మంది ఏజెంట్లను నియమించుకొని 1759 మందిని మోసం చేసారని తెలిపారు. పెట్టుబడి దారుల నుండి రూ.170 కోట్లు వసూలు చేసి రూ.105 కోట్లు చెల్లించి, రూ.65 కోట్లు కమిషన్ రూపంలో పెట్టుబడిదారులకు చెల్లిస్తామని నమ్మ బలుకుతూ ఉండేవారని చెప్పారు. గత ఏడాది అక్టోబర్ నుంచి లావాదేవీలు నిలిచిపోవడంతో ఈ ఏడాది ఏప్రిల్లో కంపిని బోర్డు తిప్పేసిందని నిందితుల్లో ఒకరైన అనిల్ కుమార్ పేరిట నెల్లూరు జిల్లా దుత్తలూరు మండలం, నందిపాడులో 22 ఎకరాలు స్థలం కొనుగోలు చేసారని పేర్కొన్నారు. శాండిల్ వుడ్ వేసి ప్లాట్లుగా మార్చి 9ఎఫ్ఎక్స్ గ్లోబల్ ట్రేడింగ్ కంపెనీలో పెట్టుబడి పెట్టిన సభ్యులకు ఇవ్వాలని నిందితులు నిర్ణయించుకున్నరని తెలిపారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదుతో రాజేష్, తిరుపాల్ రెడ్డి, సుబ్బారెడ్డి, రసూల్ సాహేబ్, యోగానంద చౌదరి, అనిల్ కుమార్లను అరెస్టు చేశామని వెల్లడించారు. వారిని కోర్టుకు హాజరు పరుస్తామన్నారు. పెట్టుబడి పెట్టండి డబ్బులు రెట్టింపు అవుతాయని నమ్మబలికే ఎలాంటి ట్రేడిగ్లలో చేరి ప్రజలు మోసపోకూడదని ఇలాంటి వ్యక్తుల నుండి దూరంగా ఉండాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో అర్బన్ సిఐ సుధాకర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్పి మహబూబ్బాషా

సిఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు : కలెక్టర్



హెలీప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పి, అధికారులు

ప్రజాశక్తి- రాయచోటి

ఈనెల 9న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటనను పకడ్బందీ ఏర్పాటు చేయాలని కలెక్టర్ గిరీష అధికారులను ఆదేశించారు. మంగళశారం స్థానిక కలెక్టరేట్లో ముఖ్యమంత్రి పర్యటనపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ జాకియా ఖానం కుమారుడి వివాహ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రాయచోటి వస్తున్నందున ఏ ఒక్క చిన్న పొరపాటు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. ఈ మేరకు సంబంధిత ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలన్నారు. హెలిప్యాడ్ నుంచి సిఎం వెళ్లే రహదారి పొడవునా సచివాలయం సిబ్బందిని నియమించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా శాఖల పరిధిలో వారికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. హెలిప్యాడ్, బారికేడ్లు, అగ్నిమాపక వాహనం ఏర్పాటు, భద్రతా సౌకర్యం, పార్కింగ్, ప్రోటోకాల్, సేఫ్ రూమ్ సౌకర్యం, విద్యుత్ సరఫరా, పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం కల్పన తదితర అన్ని రకాల ఏర్పాట్లు సక్రమంగా చేయాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యుత్ సరఫరా అంతరాయం కలిగితే వెంటనే జనరేటర్ ద్వారా విద్యుత్ సౌకర్యం కల్పించాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటన లో జెడ్ ప్లస్ గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని పోలీసులను ఆదేశించారు. సమీక్షలో ఎస్పి కృష్ణారావు, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, అడిషనల్ ఎస్పి, ఆర్డిఒలు, వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



ప్రతిభ చూపిన విద్యార్థులతో పాఠశాల ఉపాధ్యాయులు

క్యాట్లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా నిర్వహించే నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్లో పట్టణ కేంద్రంలోని ఆర్ఎస్ రోడ్డులో ఉన్నటువంటి స్థానిక శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన 199 మంది విద్యార్థులు గణితం, భౌతిక శాస్త్రం, రసాయనశాస్త్రం విభాగాలలో సెకండ్ లెవెల్ పరీక్షకు ఎంపికైనట్లు ఎజీఎం రమణయ్య, ప్రిన్సిపల్ ఆకేపాటి సుధాకర్ రెడ్డి తెలిపారు. మంగళవారం శ్రీచైతన్య పాఠశాలలో విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈ టెస్ట్లో ఉత్తమ ప్రతిభ చూపిన వారికి నగదు, మెరిట్ సర్టిఫికెట్స్ అందజేస్తారని తెలిపారు. ఇంతటి విజయాన్ని సాధించడానికి ఖచ్చితమైన ప్రణాళికాబద్ధమైన అభ్యసన వలన మాత్రమే సాధ్యమని, సెకండ్ లెవెల్ కు ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో శ్రీచైతన్య అకడమిక్ కో-ఆర్డినేటర్ కుటుంబరావు, వైస్ ప్రిన్సిపల్ అనూష, అకడ మిక్ డీన్ వెంకట సుబ్బయ్య, సి బ్యాచ్ ఇంచార్జి శ్రీనివాసులు, ప్రైమరీ ఇన్ఛార్జి కస్తూరి మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కేన్సర్ వ్యాధి పట్ల అవగాహన అవసరం

ప్రజాశక్తి-పీలేరు

ప్రాథమిక ఆరోగ్య సేవల్లో కేన్సర్ వ్యాధి నివారణ చర్యలు కూడా ఒక భాగమని, ఈ వ్యాధి పట్ల క్షేత్రస్థాయిలో అందరూ అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ తెలిపారు. మంగళవారం తలుపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో "జాతీయ క్యాన్సర్ అవగాహన" కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ అందరూ మంచి జీవనశైలిని అలవర్చు కోవడంతో పాటు, తాజా పండ్లు కూరగాయలు, ఆకుకూరలు బాగా ఆహారంగా తీసుకోవాలని తెలిపారు. శారీరక శ్రమను అలవర్చుకోవాలని, పొగాకు, వాటి ఉత్పత్తులను వాడరాదని చెప్పారు. వ్యాధి గుర్తింపు కోసం ప్రతి ఒక్కరూ స్వీయ పరీక్షలు అలవర్చుకోవాలని తెలిపారు. కేన్సర్ వ్యాధిని త్వరగా గుర్తిస్తే నివారణతో మంచి ఫలితాలు ఉంటాయని పేర్కొన్నారు. లేదంటే వ్యక్తి వ్యాధుల బారిన పడి శారీరక, మానసిక, ఆర్థిక, సామాజిక రంగాల్లో కుంగిపోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. కావున ప్రాథమిక స్థాయిలోనే కేన్సర్ను గుర్తించే అవగాహన గ్రామాల్లో ప్రతి ఒక్కరికి కల్పించాలని డాక్టర్ వైద్య సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, ఎంపీహెచ్ఇఒ, శ్రీను, పర్యవేక్షకులు కుసుమ, కృష్ణయ్య, ఎఎన్ఎంలు, సిహెచ్ఒలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



కేన్సర్పై అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

వడ్డెరల ఎస్టి సాధన సాధ్యమే

ప్రజాశక్తి - రాయచోటి

ఇప్పటికీ కేంద్రప్రభుత్వ జాబితాలో సంచార విముక్తజాతిగా ఉన్న వడ్డెరలు ఎస్టి చేర్చుటకు అన్ని అర్హతలూ కలిగి ఉన్నారని వడ్డెర జాతీయ సీనియర్ నాయకుడు ఎస్బి రాజ్ బండార్ అన్నారు. ఉభయ తెలుగురాష్ట్రాల వడ్డెర ప్రము ఖులను సమన్వయపరిచే కార్యక్రమంలో భాగంగా అన్నమయ్య జిల్లాకు విచ్చేసిన ఆయన దివంగత వడ్డెర నాయకుడు రాయచోటి మొట్టమొదటి మున్సిపల్ చైర్మన్ డి.వీరభద్రయ్యతో తనకున్న అన భవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ వైద్యానికి దీటుగా అరుదైన శస్త్రచికిత్సలుచేసి ఎంతోమంది నిరుపేద రోగులను ఆదుకుంటుండడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం ఆయన్ను అందరూ కలిసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ నలబై ఏళ్లుగా ఎస్టీ సాధనకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పెద్దలపై వివిధ రూపాల్లో పోరాడుతూ డెబ్బై ఏళ్ళ వయసు పైబడినప్పటికీ జాతిని చైతన్యపరచాలనే ఏకైక లక్ష్యంతో వ్యయప్రయాసలను లెక్క చేయకుండా కాలికి బలపంకట్టుకుని తిరుగుతున్న రాజు తమకు ఆదర్శమని ఆయన్ను గౌరవించుకోవడం తమ అదృష్టమని వారన్నారు.

ఎఐటిఎస్లో డీప్ లర్నింగ్పై పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాల ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ చొప్పా అభిషేక్రెడ్డి చేతులు మీదుగా మంగళవారం కళాశాలలో డీప్ లర్నింగ్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ పుస్తకాన్ని అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాలలో సిఎస్ఇ విభాగాధిపతిగా పనిచేస్తున్న డాక్టర్ ఎం.సుబ్బారావు రచించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం.సుబ్బారావు మాట్లాడుతూ ఈ పుస్తకం వలన ఇమేజ్ రికగ్నిషన్ నలుపు, తెలుపు చిత్రాలు, రంగు చిత్రాల అక్షరాలను గుర్తించడం, ముఖాన్ని గుర్తించవచ్చని పేర్కొన్నారు. స్పీచ్ రికగ్నిషన్ ద్వారా మాటలు, ధ్వని గుర్తించవచ్చున్నారు. వ్యాధి నిర్ధారణతో వైద్యరంగంలో వ్యాధి లక్షణ పరిశీలన, రోగ నిర్ధారణ చేయవచ్చని పేర్కొన్నారు. ఫైనాన్షియల్ ఆర్బిట్రేజ్ ద్వారా వ్యాపార రంగంలో వస్తు వినియోగ పద్ధతులు, అలవాట్లు, కొత్త ఆవిష్కరణలు, షేర్ మార్కెట్లలో పెట్టుబడి నిర్ణయాలు తీసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ఎంవి.నారాయణ, వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, డాక్టర్ పి.పణీంద్రకుమార్ రెడ్డి, డాక్టర్ కె.ఉదయ్ కుమార్ రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఘనంగా 'సాయి' కళాశాల వ్యవస్థాపక దినోత్సవం

ప్రజాశక్తి - రాయచోటి

శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం 23వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సాయి విద్యాసంస్థల కరస్పాండెంట్ కె.పి.వి సుబ్బయ్య మాట్లాడుతూ 23 సంవత్సరాల నుంచి వెనుకబడిన రాయచోటి పరిసర ప్రాంత విద్యార్థులకు ఎటువంటి లాభా పేక్ష లేకుండా సాంకేతిక విద్యను అందించడం శుభపరిణామన్నారు. విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును అందించిన ఘనత శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల సొంతమని అభిప్రాయపడ్డారు. పూర్వపు విద్యార్థులు బ్యాంకింగ్, సాఫ్ట్వేర్, ఇస్రో, వ్యాపార, అఖిల భారత స్థాయి, ప్రభుత్వ, ప్రయివేటు రంగాలలో ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని తెలిపారు. కళాశాలను ఆదరించిన విద్యార్థిని విద్యార్థులకు, తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేవారు. కళాశాలలో ర్యాగింగ్ రహిత, క్రమశిక్షణ, నైతిక విలువలతో కూడిన విద్యను అందిస్తున్నామని చెప్పారు. అర్హులైన విద్యార్థినీ విద్యార్థులకు 100 శాతం ఉద్యోగ భరోసా కల్పిస్తున్నామని, విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పిస్తూ రాయచోటి నియోజకవర్గ వివిధ మండలాల నుంచి బస్సు సౌకర్యాన్ని కల్పిస్తున్నామని తెలియజేశారు. రాబోయే విద్యా సంవత్సరం నుంచి ఎన్బిఎ, నేక్, అటానమస్ గుర్తింపులకు కార్యాచరణను వేగవంతం చేస్తున్నామని తెలియజేశారు. కార్యక్రమంలో శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.బాలాజీ, వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడా పరికరాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

తంబళ్లపల్లెలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి వసంత ఆధ్వర్యంలో క్రీడా దుస్తులు, పరికరాలును వైసిపి జిల్లా అధ్యక్షుడు, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్రెడ్డి, తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, వైసిపి రీజనల్ కో-ఆర్డినేటర్ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి ఆవిష్కరించారు. తంబళ్లపల్లెకు విచ్చేసిన శ్రీకాంత్రెడ్డి, రామసుబ్బారెడ్డిలకు ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతాలు పలికారు. నాయకులు, కార్యకర్తలుతో పార్టీ అభివృద్ధి కార్యక్రమాలును శ్రీకాంత్రెడ్డి, ద్వారక నాథ్ రెడ్డి, రామసుబ్బారెడ్డి చర్చించారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా ప్రత్యేక కలెక్టర్ శ్రీకళ

సంక్షేమ హాస్టల్లో జిల్లా అధికారుల విచారణ

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

బాలికో ఉన్నత పాఠశాల సంక్షేమ వసతి గృహంలో మంగళవారం జిల్లాస్థాయి అధికారులు తనిఖీలు నిర్వహించి ఎస్ఎఫ్ఐ నాయకులు చేసిన ఫిర్యాదు పై విచారణ చేపట్టారు. సంక్షేమ వసతి గ ృహంలో విద్యార్థినీలకు నాణ్యమైన ఆహారం అందలేదని, వార్డెన్ శోభారాని లేని విద్యార్థులను పట్టికలో చేర్చి హాజరు వేస్తున్నారని ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు అందడంతో జిల్లా కలెక్టర్ గిరీష పి ఎస్ ఆదేశానుసారం జిల్లా ప్రత్యేక కలెక్టర్ శ్రీకళ, జిల్లా పంచాయతీ అధికారి ధనలక్ష్మి, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి సందప్ప లు మంగళవారం సంక్షేమ వసతి గ ృహం సందర్శించి విద్యార్థి సంఘాల నాయకుల సమక్షంలో విచారణ చేపట్టారు. విద్యార్థినీలతో మాట్లాడి వివరాలు సేకరించారు. ఈ సందరరేగా జిల్లా ప్రత్యేక కలెక్టర్ శ్రీకళ మాట్లాడుతూ స్పందనలో వచ్చిన ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం సంక్షేమ వసతి గ ృహంలో విచారణ చేపట్టడం జరిగిందని, నివేదికను కలెక్టర్ కు సమర్పించనున్నట్లు తెలియజేశారు.

ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి

- ఆర్ఎస్యు జీపుజాతాలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రశాంత్

ప్రజాశక్తి - రాయచోటిటౌన్

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఆర్ఎస్యు ఆధ్వర్యంలో ఉమ్మడి కడప జిల్లా వ్యాప్తంగా పది నియోజకవర్గాలు కలుపుతూ జీపు జాతా నిర్వహించారు. మంగళవారం జీపు జాతా పట్టణానికి చేరుకుంది అనంతరం మాసాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రశాంత్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం పేరుకే జగనన్న గోరుముద్ద కార్యక్రమం తీసుకొచ్చి నాసిరకమైన భోజనం విద్యార్థులకు పెడుతున్నారని వాపోయారు. ఉడికీ ఉడకని అన్నం, నీళ్ల రసం, కుళ్లిన గుడ్డు అందిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని ప్రాంతాల్లో కాలం తీరిపోయిన చిక్కిలి విద్యార్థులకు అందజేస్తున్నారన్నారు. దీని ద్వారా విద్యార్థులు కడుపు నొప్పితో బాధపడుతూ ఆస్పత్రుల పాలవుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జీపు జాతా బృందం నాయకులు హరి,వీరాంజనేయులు, వంశీ, చంద్ర, చరణ్ పాల్గొన్నారు.

ఆర్టిసి బస్సులను కండీషన్లో పెట్టాలి : ఎస్డబ్ల్యూఎఫ్

ప్రజాశక్తి-పీలేరు

ఆర్టీసీ బస్సులు మరమ్మతులకు గురికాకుండా వాటిని కండిషన్లో ఉంచి, స్పీడ్ లాక్ తొలగించాలని ఎస్డబ్ల్యూఎఫ్ నాయకులు తెలిపారు. మంగళవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ఎస్డబ్ల్యూఎఫ్ యూనియన్ కార్యాలయంలో డిపో అధ్యక్షులు కెసిఎస్ రెడ్డి అధ్యక్షతన ఉద్యోగ, కార్మికుల సమావేశాన్ని నిర్వహించారు. పలు సమస్యలను స్థానిక డిపో మేనేజర్ దృష్టికి తీసుకు వెళ్లే విషయంపై అందరూ ఏకాభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ ఆదాయ అభివృద్ధికి దోహదపడుతున్న కార్గో సేవల విస్తరణకు తమ వంతు సహకారాన్ని అంది స్తామని తెలియజేశారు. ముఖ్యంగా ఉద్యోగ, కార్మికులను ఈపికె, కెఎంపిఎల్ కోసం ఒత్తిడి చేయకుండా చార్ట్ డ్యూటీలకు పంపాలని, కార్మికులను నిరాశ పరుస్తున్న సిఐ తన వైఖరిని మార్చుకోవాలని, ఫిర్యాదుల విషయంలో కార్మికు లను ఏకపక్షంగా బలి పశువులను చేయడం మానుకోవాలన్న తదితర డిమాం డ్లను వ్యక్తం చేశారు. సమావేశంలో డిపో సెక్రటరీ హెచ్ఎం బాబు పాల్గొన్నారు.

రోల్ మోడల్గా ఎదగాలి : గిరీష



స్టిక్కర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ గిరీష, జెసి ఫర్మాన్ అహ్మద్ఖాన్

ప్రజాశక్తి - రాయచోటి/రాయచోటి టౌన్

స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు క్రమశిక్షణతో రోల్ మోడల్గా ఎదగాలని కలెక్టర్ గిరీష ఆకాంక్షించారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ 74వ ఫౌండేషన్ డే (ఫ్లాగ్డే) సందర్భంగా మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ను జిల్లా సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో స్కౌట్ అధికారులు, విద్యార్థులు గౌరవ సూచికంగా కలిశారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ గుర్తుతో కూడిన ఫౌండేషన్డే స్టిక్కర్స్, పోస్టర్ను కలెక్టర్కు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్కౌటిజంతో చిన్ననాటి నుండే విద్యార్థులకు సేవాభావం అలవడుతుందన్నారు. తల్లిదండ్రులు, గురువులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించడానికి స్కౌట్స్ శిక్షణ తోడ్పడుతుందన్నారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే

స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్రెడ్డి కోరారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ 74వ ఫౌండేషన్ డే (ఫ్లాగ్ డే) సందర్భంగా మంగళవారం జిల్లా సెక్రటరీ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో స్కౌట్ అధికారులు, విద్యార్థులు కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో దేశ భక్తి, నైతిక విలువలు, సామాజిక సేవ పెంపొందడానికి స్కౌట్ శిక్షణ తోడ్పడు తుందన్నారు. స్కౌట్ సర్టిఫికెట్ కలవారికి విద్యా ఉద్యోగాలలో రిజర్వేషన్ సౌకర్యం కలదన్నారు. ప్రతి పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని స్కౌట్ అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడం ద్వారా మంచి పౌరులుగా తీర్చిదిద్దేందుకు స్కౌట్స్ అండ్ గైడ్స్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. స్కౌట్ క్రమశిక్షణకు మారు పేరని, విద్యార్థి దశలో ప్రతి విద్యార్థి స్కౌట్లో చేరాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరాం పురుషోత్తం, డిప్యూటీ డిఇఒ వరలక్ష్మి, అసిస్టెంట్ డైరెక్టర్ ప్రసాద్ బాబు, జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి, అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ లక్ష్మీకర, స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు పాల్గొన్నారు.



ఎస్ఐ తిప్పేస్వామికి వినతిపత్రం ఇస్తున్న నిర్వాహకులు

ఉరుసు ఉత్సవాలకు బందోబస్తు : ఎస్ఐ

ప్రజాశక్తి- కలకడ

ఉరుసు ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు భారీ బందోబస్తున్న ఏర్పాటు చేస్తామని ఎస్ఐ తిప్పేస్వామి అన్నారు. మండలంలోని కలకడ పంచాయతీ ఇందిరమ్మ కాలనీ సమీపంలో ఉన్న దర్గా వద్ద ఉరుసు మహోత్సవం నిర్వహిస్తున్న సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు కోరుతూ ఎస్ఐకి వినతి పత్రాన్ని నిర్వాహకులు అందజేశారు. ఈ నెల 9,10వ తేదీలలో నిర్వహించే ఉరుసు మహోత్సవంలో హిందూ ముస్లింలు వేల సంఖ్యలో భక్తులు వస్తారని వారిని అదుపు చేయడానికి మరియు ఎలాంటి ఘర్షణలు అవాంఛనీయ సంఘటనలు చోటు జరుపుకుంటున్న బందోబస్తు నిర్వహించాలని కోరుతూ వినతి పత్రాన్ని సమర్పించినట్లు తెలిపారు. ఈనెల 9వ తేదీ గంధం మహోత్సవం 10వ తేదీ ఉరుసు మహోత్సవంలో పాటల కచేరి ఉంటుందని ఇందుకోసం బందోబస్తు నిర్వహించాలని వారు కోరినట్లు తెలిపారు.

16న కలకడ మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి -కలకడ

మండల సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 16వ తేదీన నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రమైన కలకడ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి శ్రీదేవి రవికుమార్ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సర్వ సభ్య సమావేశానికి నియోజకవర్గస్థాయి, మండల స్థాయి అధికారులు తమ తమ నివేదికలతో హాజరుకావాలని ఆయన కోరారు. ఈ సమావేశానికి మండ లంలోని జడ్‌పిటిసి, ఎంపిటిసిలు, సర్పంచులు, ప్రత్యేక ఆహ్వానితులు, పంచా యతీ కార్యదర్శులు, వీఆర్వోలు, హాజరుకావాలని పిలుపునిచ్చారు.

బస్సు యాత్రను విజయవంతం చేయండి

ప్రజాశక్తి - తంబళ్లపల్లె

ఈ నెల 10వ తేదీన తంబళ్లపల్లి నియోజకవర్గంలో జరిగే ప్రజా సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని వైసిపి రీజనల్ కో-ఆర్డి నేటర్ రామసుబ్బారెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి, వైసిపి జిల్లా అధ్య క్షులు గడికోట శ్రీకాంత్‌రెడ్డి, ఉపాధ్యక్షులు పాగొండ ఖలీల్ అహ్మద్ పేర్కొన్నారు. మంగళవారం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో పేద, బడుగు-బలహీన వర్గాలకు అండగా నిలుస్తోందన్నారు. మొలకలచెరువులో జరగనున్న బస్సు యాత్రలో మంత్రి ఉషా శ్రీచరణ్, జయరాం, అనీల్ కుమార్ యాదవ్, హఫీజ్ ఖాన్, రాంబాబు పాల్గొంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు సిఆర్ చిన్నికృష్ణ, ప్రదీప్‌రెడ్డి, భీమగాని ప్రభాకర్ రెడ్డి, కో-ఆప్షన్ మెంబర్ నాసర్ వలి, రామచంద్ర యాదవ్, రఘు, రవి, రామ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

ఈశ్వర్‌పై పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలి

ప్రజాశక్తి - రాయచోటి

దళిత నాయకుడు బండి ఈశ్వర్‌పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తవేయాలని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కో -కన్వీనర్ ఎస్.రామాంజనేయులు పేర్కొన్నారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయం ప్రక్కన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఫ్లెక్సీ దగ్గర ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు మాట్లాడారు. గత నెల 27న టి.సుండుపల్లె మండలం జికెరాచ పల్లిలో దళితులపై దాడి చేసిన ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి వర్గీయులపై ఎస్‌సి, ఎస్‌టి కేసు పెట్టడంతో జీర్ణించుకోలేని వ్యతిరేక వర్గీయులు దళితులపై ప్రతి కేసు పెట్టారని చెప్పారు. అందులో గొడవకు ఎటువంటి సంబంధం లేని బండి ఈశ్వర్ పేరు చేర్చడం దారుణమని వాపోయారు. ఎఫ్ఐఆర్‌లో సుండుపల్లి ఎస్ఐ రామకృష్ణారెడ్డి పొందుపరచడం కక్ష సాధింపులో భాగమే పేర్కొన్నారు. పోలీస్ వ్యవస్థ రాజ్యాంగాన్ని విస్మరించి రాజకీయ నాయుకులకు వత్తాసు పలకడం చట్టాన్ని ఉల్లంగిచడమే అని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత దళితులనే లక్ష్యంగా చేసుకుని కొన్ని వేల మంది దాడులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధానాలు కొనసాగితే రాబోవు ఎన్నికలలో వైసిపికి రాజకీయ భవిష్యత్తు ఉండదని హెచ్చరించారు. వెంటనే పోలీసు ఉన్నతాధికారులు స్పందించి కేసులో ముద్దాయిని చేసిన బండి ఈశ్వర్ పేరు తొలగించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాల మహానాడు అధ్యక్షులు బండి ఈశ్వర్, ప్రదీప్ కుమార్, శిభ్యాల నాగేశ్వరావు ,నవత యువజన సంఘం నాయకులు పామయ్య, కె.వి రమణ, డివి రమణ, రామకృష్ణ, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మద్యం కేసులు మాఫీ

ప్రజాశక్తి-ములకలచెరువు

మొదటిసారి పది లీటర్ల అక్రమ మద్యం కేసులో పట్టుబడిన వారికి అపరాధ రుసుం ద్వారా కేసులు మాఫీ చేసుకోవచ్చని ఎస్ఇబి సిఐ మల్లిక తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ కర్ణాటక అక్రమ మద్యంతో పట్టు బడిన వారు మద్యం మదింపు బాటు ఐదు రెట్లు అధిక ఆపారాధ రుసుం చెల్లించాలన్నారు. ఆంధ్ర మద్యంతో పట్టుబడినవారు మూడురెట్లు ఆపారాధ రుసుం చెల్లించి కేసుమాఫీ చేసుకొనేలా ప్రభత్వం అవకాశం కల్పించిందన్నారు.

ప్రతి కుటుంబానికీ ఆరోగ్యశ్రీ కార్డులు

ప్రజాశక్తి -కలకడ

ప్రతి కుటుంబంలో ఆరోగ్యశ్రీ కార్డును కలిగి ఉండాలని ఎంపిపి శ్రీదేవి రవికుమార్ తెలిపారు. మంగళవారం ఎంపిడిఒ కార్యాలయంలో బాట వారిపల్లి సచివాలయం పరిధిలోని వాలంటీర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాటవారిపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న ప్రతి కుటుంబం ఆరోగ్యశ్రీ కార్డు కలిగి ఉండాలన్నారు. వివిధ జబ్బులకు వైద్యశాలలో వైద్యం అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. పంచాయతీలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలపై అవగాహన కల్పించారు.

చంద్రబాబుతోనే భవిష్యత్తుకు గ్యారెంటీ : మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బి.కొత్తకోట

ఐదుకోట్ల ఆంధ్ర ప్రజల భవిష్యత్తు బాగుపడాలంటే మళ్లీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిని చేయాలని మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం పిటిఎం మండలంలోని బూచిపల్లి గ్రామంలో బాబు భరోసా-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే మహిళలకు న్యాయం జరుగుతుందని, ఆరు గ్యారెంటీల ప్రతిపాదనతో తాము ముందుకు వెళ్తున్నామని తెలిపారు. తనపై ఆరుసార్లు దాడి జరిగిందని, తాను భయపడలేదని ప్రజల కోసం ఎంతటికైనా తెగిస్తామని, ప్రజల కోసం తాము ప్రాణ త్యాగానికైనా సిద్ధమని వెల్లడించారు. ప్రజలందరికీ అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఈ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆనందరెడ్డి, హరిప్రసాద్, ఈశ్వరప్ప, శ్రీనివాసులు, కేశవ, కనకంటి ప్రసాద్, శివ, మస్తాన్, సుకుమార్, ఆలేటిపల్లి శ్రీనాథ్, సిద్ధప్ప నాయుడు, ఆనంద్, జనసేన నాయకులు, సూరి, సోమశేఖర, దేవేంద్ర పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే శంకర్

బస్సులన్నీ సిఎం సభకు.. ఇబ్బందుల్లో ప్రయాణికులు



బస్టాండ్‌లో బస్సుల కోసం నిరీక్షిస్తున్న ప్రయాణికులు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తిలో మంగళవారం నిర్వహించిన ముఖ్యమంత్రి బహిరంగ సభకు ప్రజలను తరలించడానికి రాయచోటి ఆర్‌టిసి డిపో నుంచి సగానికిపైగా బస్సులను కేటాయించడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. స్థానిక ఆర్‌టిసి బస్టాండ్‌లో ఉదయం నుంచి సాయంత్రం వరకు బస్సుల కోసం ప్రయాణికులు గంటల తరబడి పడిగాపులుకాశారు. రాయచోటి డిపోలోని బస్సులు అత్యధిక సర్వీసులు కడపతో పాటు గడికోట, వీరబల్లి, వేంపల్లి, చిన్నమండెం, తిరుపతి వివిధ ప్రాంతాల ప్రయాణికులకు సేవలు అందిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పుట్టపర్తిలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పర్యటనతోపాటు బహిరంగ సభను కూడా ఏర్పాటు చేశారు. ఎప్పటి మాదిరిగానే సిఎం సభకు జనాన్ని తరలించడానికి అధికారులు బస్సులను ఏర్పాటు చేశారు. రాయచోటి డిపోలో ఉన్న సగానికి పైగా బస్సులను కేటాయించారు. వీటిని తెల్లవారుజామునే పంపారు. దీంతో రాయచోటి నుంచి కడప, గడికోట, వీరబల్లి, వేంపల్లి, తిరుపతి రూట్లలో సగానికిపైగా సర్వీసులు తగ్గిపోయాయి. బస్సు సర్వీసులను రద్దు చేసినట్టు చెబుతున్నారు. దీంతో ఈ మార్గాల్లో ప్రయాణించే వారు ఆర్టీసీ బస్టాండ్‌లో గంటల తరబడి నిరీక్షించాల్సి వచ్చింది. ఒక బస్సు వస్తే మూడు బస్సులకు సరిపడ జనం ఎగబడుతున్నారు. చిన్న పిల్లలున్న మహిళలు, వృద్ధులు బస్సు ఎక్కడానికి చాలా ఇబ్బంది పడ్డారు. వివిధ మార్గాల్లో ఉన్న విద్యా సంస్థలకు రాయచోటి నుంచి నిత్యం వేలాది మంది విద్యార్థులు రాకపోకలు సాగిస్తుంటారు. ఇంకా చిరు వ్యాపారులు, వివిధ పనులపై వెళ్లే ప్రయాణికుల తాకిడి కూడా ఎక్కువగా ఉంటుంది. సిఎం సభకు సగానికిపైగా బస్సులను తరలించడంతో వీరంతా తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఆర్‌టిసి బస్టాండ్ తోపాటు పట్టణంలోని బస్టాప్‌ల వద్ద చాలాసేపు నిరీక్షించాల్సి వచ్చింది. ఉదయం కళాశాలలకు వెళ్లేందుకు సమయానికి బస్సులు రాకపోవడంతో ప్రయివేటు వాహనాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. కాగా ప్రయాణికులకు ముందస్తు సమాచారం లేకుండా సిఎం సభకు సగానికిపైగా బస్సులను కేటాయించడంపై ప్రయాణికులు మండి పడుతున్నారు.

అంబేద్కర్ గురుకుల పాఠశాల సంఘటనపై విచారణ

- విద్యార్థినిని పరామర్శించిన ఎంపిపి, సొసైటీ జాయింట్ సెక్రటరీ

ప్రజాశక్తి- నందలూరు

మండలంలోని ఆడపూరు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో సోమవారం సాయంత్రం డార్మెటరీ భవనం పైనుంచి దూకిన ఇంటర్ ఫస్టియర్ విద్యార్థిని రెడ్డమ్మ సంఘటనపై సొసైటీ జాయింట్ సెక్రెటరీ శివరాం, ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా శివరాం మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం సొసైటీ సెక్రటరీ పావన మూర్తి ఆదేశాల మేరకు కడప రిమ్స్ ఆసుపత్రికి చేరుకుని విద్యార్థిని పరామర్శించానన్నారు. విద్యార్థి పరిస్థితి నిలకడగా ఉంద న్నారు. తల్లిదండ్రులు కొద్దిరోజుల క్రితం ఒకరి తర్వాత మరొకరు మృతి చందడంతో కలత చెందడంతో ఈ పనిచేశానని విద్యార్థి తెలిపిందని పేర్కొన్నారు. ఆస్తి కోసం బాబాయ్ వేధింపులు కూడా కారణమనే కోణంలో విచారణ చేస్తున్నామన్నారు. గురుకుల పాఠశాలలో విద్యార్థుల పట్ల జాగ్ర త్తలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సంఘటనపై విద్యా ర్థులను విచారించగా విద్యార్థి సున్నితమైన మనసుగలదని ఎవరితోనూ ఎక్కువ మాట్లాడేది కాదని విద్యార్థులు తెలిపారు అన్నారు. ముందుగా విద్యార్థి మేడపై దూకిన సంఘటన స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో వసతులు సరిగా లేవని, వాకిళ్లు పాడైపోవడం వల్ల విద్యార్థి మేడ పైకి వెళ్ళవలసి



విద్యార్థులను విచారిస్తున్న ఎంపిపి, సొసైటీ జాయింట్ సెక్రటరీ

వచ్చిందని ఇలాంటి సంఘటనలు జరగకుండా కొత్త వాకిళ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. విద్యార్థులను కన్న బిడ్డల్లా చూసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు అన్నం నాగేంద్ర, పల్లె మాధవి, జిల్లా వక్ఫ్ బోర్డ్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్, సర్పంచులు నందలూరు భాస్కర్ రెడ్డి, జంబు సూర్యనారాయణ, ఎంపిటిసి సోమిశెట్టి ప్రభాకర్, వైసిపి నాయకులు ఆర్ముగం విశ్వనాధ్, కాకి చంద్ర, పల్లె గ్రీస్మంత్‌రెడ్డి పాల్గొన్నారు.

కందిలో సస్యరక్షణతో అధిక దిగుబడి

- వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం.వి.శ్రీకాంత్



కందిలో యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

ప్రజాశక్తి-కలికిరి

కంది పంటలో సస్యరక్షణ చర్యలు చేపడితే అది దిగుబడులు వస్తాయి అని వ్యవసాయ సహాయ సంచాలకులు ఎంవి.శ్రీకాంత్ అన్నారు. మంగళవారం కలికిరి మండలంలోని ఫతేగడ గ్రామంలోని కంది పొలాలను కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ వై.పీరుసాహెబ్, జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీకాంత్ పరిశీలించారు. కందిలో వెర్రి తెగులు, శనగపచ్చ పురుగు గుడ్లు గమనించి నట్లు వారు తెలిపారు. రైతులు వెర్రి తెగులును గొడ్డుమోతు తెగులని అంటారని, ఈ తెగులు ఆశించిన మొక్కలలో ఆకులు చిన్నవిగా మారి పత్రహరితం రంగు మారిపోతుందని, దీంతో పూత, కాయ ఏర్పడదని, ఈ తెగులు నివారణకు క్రింద సూచించిన పద్దతులు పాటించాలని సూచించారు. తెగులు ఆశించిన మొక్కల్ని తీసి నాశనం చేయాలని, ఈ తెగులు నివారణకు గాను పంట విత్తిన 30 రోజుల తర్వాత నీటిలో కరిగే గంధకం రెండు గ్రాములు లీటర్ నీటి కలిపి పిచికారి చేయాలని, 60 రోజుల దశలలో ప్రొపర్గైట్ 2 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేసి వెర్రి తెగులును సమర్థవంతంగా నివారించవచ్చునని తెలి పారు. ఉధృతి ఎక్కువగా ఉంటే ఫెనాజిక్విన్ 2.5 మిలీ లేదా ఫెన్ పైరోక్సీ మాట్ 1.5 మిల్లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేసి నివారించవచ్చునని, మొగ్గ దశలో మొగ్గలపై శనగపచ్చ పురుగు గుడ్లు గమనించడం జరిగిందని అన్నారు. దీని నివారణగాను వేపనూనె 5 మిల్లీ లీటరు నీటిలో కలిపి పిచికారి చేసుకొని శనగపచ్చ పురుగు గుడ్లను లేదా వాటి లార్వాలను సమర్థవంతంగా నివారించవచ్చునని తెలిపారు. తర్వాత గ్రామంలోని ఆర్బికే నందు రైతులతో కందిలో సాగు యాజమాన్యం పై చర్చ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సహాయ సంచాలకులు లోకేష్ రైతులు, అగ్రికల్చర్ కాలేజ్ వ్యవసాయ కళాశాల మహానంది నుంచి వచ్చిన విద్యార్థులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం : ఎంపిడిఒ

ప్రజాశక్తి - రామసముద్రం

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, బాల్య వివాహాలు నిర్మూలన లక్ష్యంగా పనిచేయండిని ఎంపిడిఒ నారాయణస్వామి అన్నారు. కలెక్టర్ గిరీష ఆదేశాల మేరకు మంగళవారం స్త్రీశక్తి భవనంలో మండ లాధికారులు, ఐసిడిఎస్, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ, ఎఎన్ఎంలకు అవగాహన కల్పించారు. బాల్య వివాహాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలుంటాయని ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం ద్వారా మండలంలో పూర్తిగా అరికట్టవచ్చున్నారు. పిల్లలను బడికి మాన్పించి చిన్న వయస్సులోనే బాల్యవివాహాలు చేయడం వల్ల వారి జీవితాన్ని చిదిమేస్తు న్నారన్నారు. బాల్య వివాహాల నిషేధ చట్టం 2006 ప్రకారం అమ్మాయికి 18 ఏళ్లు, అబ్బాయికి 21 ఏళ్లలోపు వారికి వివాహం చేయడంనేరమని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. బాల్యంలో పెళ్లిళ్లు ఇష్టంలేని కొంతమంది అమ్మాయిలు ప్రభుత్వం ఏర్పాటు చేసిన చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1098కు సమాచారం అందించేటట్లు అవగాహన కల్పించాలని అన్నారు. ఐసిడిఎస్, పోలీస్ శాఖ, స్వచ్ఛంద సంస్థల సహకారంతో అధికారులు బాల్య వివాహాలు అరికట్టడానికి కృషి చేయాలన్నారు. బాల్య వివాహం జరిగినట్టు నిర్ధారణ అయితే చట్టప్రకారం రెండేళ్ల జైలు శిక్ష, రూ. లక్ష జరిమానా విధిస్తూ, పెళ్లికి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ నారాయణ స్వామి

హాజరైన ప్రతి ఒక్కరిని బాధితులు చేసేందుకు అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో సిడిపిఒ సుజాత, డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసులు, ఇఒపిఆర్‌డి సుధాకర్‌రెడ్డి, ఎపిఎం సుబ్రమణ్యం, ఎంఇఒలు హేమలత, ఆంజనేయులు, మహిళ హెడ్ కానిస్టేబుల్ శాంత కుమారి పాల్గొన్నారు.

గుంతలు పూడ్చాలని వినతి



ఇఒపిఆర్‌డికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ప్రజాశక్తి - సుండుపల్లె : మండలంలోని సుండు పల్లెలో అగ్రహారం నుంచి పెద్దపల్లికి వెళ్లే రోడ్డు మార్గంలో పెద్ద పెద్ద గుంతలున్నాయని, వాటిని పూడ్చాలని జనసేన పార్టీ నాయకులు రామా శ్రీనివాసులు మంగళవారం ఇఒపిఆర్‌డి సురేష్‌బాబు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జనసేన నాయ కులు మాట్లాడుతూ పంచాయతీ నిధులున్నా పంచాయతీ కార్యదర్శి పట్టించు కోవడం లేదని వాపోయారు. ఏ గ్రామాలకు వెళ్లినా రోడ్లు, డ్రెయినేజీ కాలు వలు దారుణంగా ఉన్నాయని పేర్కొన్నారు. అగ్రహారం నుంచి సామ్నేనగడ్డ దళితవాడ వరకు రోడ్డు దారుణంగా ఉండడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా రోడ్డు మరమ్మతులు చేయాలని, డ్రెయినేజీ కాలవలు మరమ్మతులు చేయాలని కోరారు.

విద్యార్థులకు ఎలాంటి సమస్యలు రానీయొద్దు

ప్రజాశక్తి-సుండుపల్లి : హాస్టల్ విద్యార్థులకు ఎలాంటి సమస్యలు రానీయకుండా అన్ని వసతులు కల్పించాలని సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ హుస్సేన్, డిఎస్‌డబ్ల్యుఒ ప్రేమసాగర్ పేర్కొన్నారు. మంగళవారం వారు మండల కేంద్రంలోని బిసి, ఎస్‌సి హాస్టళ్లను తనిఖీ చేశారు. ఎస్‌సి హాస్టల్‌ను పరిశీలిలంచిన అనంతరం బిసి హాస్టల్‌ను తనిఖీ చేశారు. అక్కడి బాత్‌రూములు, తాగునీరు వంటి వసతులపై ఆరాతీశారు. విద్యార్థులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తే చర్యలు తప్పవని వార్డెన్ రెడ్డయ్యను హెచ్చరించారు. ఎస్‌సి, బిసి హాస్టళ్ల అద్దె భవనాల్లో నడుస్తున్నాయని, సొంత భవనాలు ఏర్పాటు చేయాలని వార్డెన్ వారి దృష్టికి తీసుకెళ్లారు.

మానవీయ విలువలను పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి -నందలూరు : ప్రతి విద్యార్థి మానవీయ విలువలను పెంపొందించుకొని, జీవితంలో ఉత్తమ పౌరులుగా ఎదగాలని మానవతా స్వఛరేద సేవా సంస్థ రాజంపేట మండల శాఖ అధ్యక్షులు లయన్ అబ్దుల్లా, డైరెక్టర్ వేణుగోపాల్ నాయుడులు పిలుపునిచ్చారు. మంగళవారం సాయంత్రం మండలంలోని నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నైతిక విలువలపై విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ మానవతా స్వఛరేద సేవా సంస్థ లక్ష్యాలను ఉద్దేశాలను అందిస్తున్న వివిధ రకాల సేవలను వారు వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయలలిత కుమారి అధ్యక్షతన జరిగిన ఈ సభలో మానవతా సంస్థ డైరెక్టర్ గంగనపల్లి వెంకటరమణ, ఉపాధ్యాయులు ఖాదర్ బాషా, డాక్టర్ నాగేంద్రప్రసాద్, శిల్పి ఆనందాచారి, తులసీ స్వర?లత, రమణమ్మ, రవిశంకర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, ఆర్.వి. రమణమ్మ, ప్రమీల రాహేల్, విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

బైకు ఢీకొని వృద్ధుడికి గాయాలు

ప్రజాశక్తి-రామాపురం : మండల పరిధిలోని బండపల్లి పంచాయతీ కర్నూలు-చిత్తూరు 40వ జాతీయ రహదారి సమీపంలో ఐరన్ హోటల్ వద్ద సోమవారం రాత్రి స్కూటర్ ఢీకొన్ని గుర్తు తెలియని వృద్ధుడికి (70) తీవ్ర గాయాలయ్యాయని ఎస్ఐ కొండారెడ్డి పేర్కొన్నారు. రామాపురం నుంచి రాయచోటి వైపు వెళ్తున్న వృద్ధుడు ఐరన్ హోటల్ సమీపంలోకి రాగానే కడప వైపు వెళ్తున్న స్కూట్ అతన్ని వేగంగా ఢీకొందన్నారు. ప్రమాదంలో వృద్ధుడికి తీవ్ర గాయాలయ్యాయని అదే సమయంలో కడపకు వెళ్తున్న డిఎంహెచ్ఒ డాక్టర్ ఎన్. కొండయ్య కారు ఆపి గాయపడిన వృద్ధుడిని 108 వాహనం ద్వారా ఆస్పత్రికి తరలించారన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు.



రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన నితీష్‌శర్మతో పీడీ, ప్రిన్సిపల్

రాష్ట్ర స్థాయి తేక్వాండో పోటీలకు నితీష్‌వర్మ ఎంపిక

ప్రజాశక్తి - పుల్లంపేట

మండల పరిధిలోని ఎపి మోడల్ స్కూల్‌లో చదువుతున్న విద్యార్థి నితీష్ వర్మ కడపలో జరిగిన ఎస్‌జిఎఫ్ అండర్-17 తేక్వాండో పోటీలలో పాల్గొని గోల్డ్ మెడల్ సాధించడం జరిగిందని పాఠశాల పీడీ నేలకంఠరావు, ప్రిన్సిపల్ లీలా శ్రీహరి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో జరగబోయే రాష్ట్ర స్థాయి తేక్వాండో పోటీలలో నితీష్ శర్మ పాల్గొంటున్నారని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించి మండల స్థాయి నుంచి జిల్లా స్థాయికి జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి అంచలంచెలుగా ఎదిగి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

బాల్ బ్యాడ్మింటన్‌కు ఎంపికైన విద్యార్థి శ్రీజ



శ్రీజ

మండల పరిధిలోని జడ్‌పిహెచ్‌ఎస్ కొత్తపేట హైస్కూల్‌లో పదవ తరగతి చదువుతున్న గలిచెర్ల శ్రీజ ఈనెల నాలుగవ తేదీ నుంచి ఆరవ తేదీ వరకు నెల్లూరు జిల్లా ఆత్మకూరులో జరిగిన రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో పాల్గొని జాతీయ స్థాయి అండర్-19 టీంకు ఎంపికయ్యారని ఫిజికల్ డైరెక్టర్ బాలశేఖర్, ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీజ త్వరలో జాతీయ స్థాయిలో జరిగే బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టు తరపున పాల్గొంటున్నారన్నారు. అమ్మాయిలు చదువుతోపాటు క్రీడల్లో కూడా రానిస్తే ఉద్యోగ అవకాశాలలో ఉంటాయని తెలియజేశారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన శ్రీ జాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించారు.



ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న వైసిపి నాయకులు

ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పెనగలూరు

గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చే ప్రతి సమస్యకు ఎప్పటికప్పుడే పరిష్కారం చూపుతున్నామని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. మంగళవారం మండలంలోని ఈటిమాపురం గ్రామ సచివాలయ పరిధిలోని మూగవారిపల్లి గ్రామంలో గడప గడపకూ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ప్రజల నుంచి వస్తున్న విన్నతులను సమస్యలను అప్పటికప్పుడు సంబంధిత అధికారులతో పరిష్కార దిశగా చర్చిస్తున్నామన్నారు. పాఠశాలల్లో జరుగుతున్న నాడు నేడు పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎపి స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కొండూరు అజయ్‌రెడ్డి, వైస్ ఎంపిపి కొండూరు విజయ్‌రెడ్డి, జడ్‌పిటిసి సుబ్బరాయుడు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ శ్రీనివాసులు రెడ్డి, బిసి కార్పొరేషన్ డైరెక్టర్ ఈశ్వరయ్య, సానారెడ్డి, తిప్పన నాగభూషణ్, నాయకులు రామిరెడ్డి, యానాదిరెడ్డి, అమర్నాథ్‌రెడ్డి, జయచంద్రారెడ్డి, చంద్ర, తహశీల్దార్ శ్రీధర్ రావు, ఎంపిడిఒ వరప్రసాద్, ఎస్ఐ సుబ్బారెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

జనసేన ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

జనసేనతోనే ప్రజా సమస్యలు పరిష్కరించబడతాయని జనసేన నాయకులు తెలిపారు. జనసేన పార్టీ అసెంబ్లీ ఇన్‌ఛార్జి మలిశెట్టి వెంకటరమణ ఆదేశాల మేరకు 121వ రోజు పవన్ అన్న ప్రజాబాట కార్యక్రమాన్ని ఉస్మానగర్, ఎర్రబల్లి, బ్రాహ్మణ వీధులలో నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. పవన్ కళ్యాణ్ ఆశయాలను, సిద్ధాంతాలను ప్రజలకు వివరిం చారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర చేనేత కార్యదర్శి రాటల రామయ్య మాట్లాడుతూ రాబోవు ఎన్నికలలో సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీని ఆదరించాలన్నారు. మన భవిష్యత్తు, మన పిల్లల భవిష్యత్తు జనసేన విజ యంపై ఆధారపడి ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు కొత్తూరు వీరయ్య ఆచారి, గోపి, నారా కిషోర్, గోవర్ధన్ ఆచారి, చౌడయ్య, పోలిశెట్టి శ్రీనివాసులు, వీర మహిళలు జెడ్డా శిరీష, మాధవి పాల్గొన్నారు.

నేడు పీలేరులో వడ్డెరల చైతన్య సభ

- జనం తరలిరావాలని నాయకుల పిలుపు

ప్రజాశక్తి-పీలేరు

పీలేరు వేర్ హౌస్ ప్రాంగణంలో బుధవారం జరిగే వడ్డెరుల చైతన్య సభను వడ్డెర సామాజిక వర్గం జయప్రదం చేయాలని సంఘ నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం సభ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ వడ్డెరులను సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉద్యోగ పరంగా అభివృద్ధిని సాధించడానికి ఐక్యమత్యం ఒక్కటే సరైన మార్గమని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్లు గడుస్తున్నా ఇతర కులాలతో పోల్చుకుంటే వడ్డెరులు అన్ని రంగాల్లోనూ బాగా వెనకబడి ఉన్నారని అన్నారు. జిల్లా పరిషత్ మొదలు పార్లమెంటు వరకు కూడా వడ్డరులు ఒక్కరూ ఆ పదవుల్లో లేరని, అదేవిధంగా ఐఎఎస్, ఐపిఎస్, హైకోర్టు, సుప్రీంకోర్టు న్యాయమూర్తుల హెూదాల్లో కూడా తమ వారు ఎవరూ లేరన్న ఆవేదన వ్యక్తం చేశారు. పీలేరు నియోజకవర్గ వడ్డెరుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 10 గంటలకు స్థానిక వేర్హౌస్ ప్రాంగణంలో జరిగే ఈ చైతన్య సభకు విశిష్ట అతిథులుగా పాకలకోట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ ఇమడి సిద్ధరామేశ్వర స్వామి, ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జివి శ్రీనాథరెడ్డి హాజరు కానున్న ఈ చైతన్య సదస్సును విజయవంతం చేయడానికి వడ్డెర సోదర, సోదరీమణులందరూ అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డైరెక్టర్ పి. నాగరాజమ్మ, పీలేరు ఏఎంసీ చైర్మన్ చంద్రగిరి ఎల్లయ్య, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, నాయకులు హరిప్రసాద్, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వడ్డెర సంఘం నాయకులు